క్లుప్తంగా

కాణిపాకం దేవస్థానం డైరెక్టర్‌గా ప్రతిమ


ఎ.ప్రతిమ

పుత్తూరు రూరల్: కాణిపాకం దేవస్థానం డైరెక్టర్‌గా వడమాలపేటకు చెందిన ఎ.ప్రతిమ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె భర్త వడమాలపేట మండల కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి మాట్లాడారు. తమకు రెండవసారి డైరెక్టర్ పదవి ఇప్పించిన మంత్రి ఆర్కే రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామితో పాటు దేవస్థానం చైర్మన్ మోహన్‌రెడ్డికి, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

కోతుల బెడదకు పరిష్కారం

నగరి : మున్సిపల్ పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవతీసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు కోతులు పట్టే వారిని రప్పించారు. మంగళవారం కోతులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వలలు వేయించి కోతులను పట్టారు. వాటిని అటవీ ప్రాంతాల్లో వదలిపెడతామని మున్సిపల్ ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం తెలిపారు.

డిప్యూటీ సీఎంకు రుణపడి ఉంటాం


దూది కాంతమ్మను సన్మానిస్తున్న కాణిపాక ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ఎప్పటికీ రుణపడి ఉంటామని కాణిపాక దేవస్థానం పాలక మండలి సభ్యురాలు దూది కాంతమ్మ(పెనుమూరు) అన్నారు. మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన కాణిపాక వరసిద్ధ వినాయక స్వామి సన్నిధిలో రెండో విడత పాలక మండలిలో సభ్యురాలిగా అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి, రాష్ట్ర విద్యుత్, మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ ఏ.మోహన్‌రెడ్డి, దూది కాంతమ్మ, దూది మోహన్ దంపతులను ఘనంగా సన్మానించారు.

కృష్ణా జలాల పంపిణీలో కేంద్రం మోసం


పోస్టర్లను విడుదల చేస్తున్న నేతలు

చిత్తూరు కార్పొరేషన్: కృష్ణా జలాల పంపిణీ అంశంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మోసం చేస్తోందని సీపీఐ నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద కడపలో బుధవారం జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కృష్ణా జలాల పునఃపంపిణీపై గెజిట్ విడుదల చేశారన్నారు. దీనివల్ల రాయలసీమ ప్రాంతాలకు నీరందక తీరని నష్టం వాటిల్లుతుందని వివరించారు. నేతలు నాగరాజన్, మణి, బాలాజీరావు పాల్గొన్నారు.

వర్సిటీలో నిర్మాణ పనుల పరిశీలన

తిరుపతిసిటీ: పద్మావతి మహిళా వర్సిటీలో అంతర్జాతీయ కార్యాలయ నిర్మాణాన్ని వీసీ భారతి, ఇంటర్నేషనల్ రిలేషన్ ప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. త్వరలో వర్సిటీలోని మూడు అంతస్తుల భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నవంబర్ నాటికి భవనాన్ని పూర్తి చేస్తామన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

తిరుపతి సిటీ: చిరుధాన్యాలతో మంచి ఆరోగ్యం సొంతమవుతుందని, ఆహారంలో అవి భాగం కావాలని ఎస్వీయూ హోమ్‌సైన్ డిపార్ట్‌మెంట్ హెడ్ కోలా మంజుల అన్నారు. మంగళవారం ఎస్వీయూ సెనేట్ హాల్‌లో బోధనేతర సిబ్బందికి చిరుధాన్యాల వినియోగం, ఉపయోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మిల్లెట్స్ వినియోగంతో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెట్టవచ్చని తెలిపారు.

సమగ్ర ఓటర్ల జాబితాకు సహకరించాలి

తిరుపతి తుడా: సమగ్ర ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి హరిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు తదితర అంశాలపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో సమీక్షించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

గడప గడపలో సాయం

- బాధలు తీరుస్తూ... భరోసా ఇస్తూ..
- అభాగ్యులకు అండగా నిలుస్తున్న మంత్రి ఆర్‌కే రోజా
- రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా సాయం

నగరి : ఒకప్పుడు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజాప్రతినిధులు, నాయకులు వీధుల్లో కనిపించేవారు. ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలు వాళ్లను వెతుక్కుంటూ వెళ్లేవారు. మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు కనిపించేవారు కాదు. అయితే ఎన్నికలతో నిమిత్తం లేకుండా ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ప్రజల కష్టాలను కనుమరుగు చేసే వరప్రదాయనిగా మారింది. ప్రభుత్వం వార్డు, సచివాలయ పరిధిలో రూ.20 లక్షలు మంజూరు చేసి మురుగు కాలువలు, నీటి సమస్య, రోడ్డు సమస్యలు లాంటి ఎన్నో వాటికి చక్కని పరిష్కారం చూపుతోంది. మరోవైపు ఎందరో అభాగ్యులకు మంత్రి ఆర్‌కే రోజా తన చారిటబుల్ ట్రస్టు ద్వారా సాయం అందిస్తున్నారు. ప్రజలకు తానున్నానన్న భరోసా, ధైర్యాన్ని నింపుతున్నారు. దీంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అంటే ఓట్ల కోసం చేసే పర్యటన కాదని అభాగ్యులకు సాయం అందించడానికి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మహత్తర పథకమని ప్రజలకు తెలియవస్తోంది.

మంత్రి రోజా సాయం అందించారు..




నా పేరు దేవి, మాది మున్సిపల్ పరిధిలోని రామ్‌నగర్.సి ప్రాంతం. మాది పేద కుటుంబం. భర్త లేడు. కరెంట్ బిల్లు కట్టకపోవడంతో రూ.6వేల వరకు బకాయి ఉండేది. విద్యుత్ సర్వీసు కట్ చేశారు. మంత్రి ఆర్‌కే రోజా మా ప్రాంతానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మా గడప వద్దకు వచ్చినప్పుడు నా బాధను వివరించా. నా బాధను అర్థం చేసుకున్న ఆమె మరుసటి రోజే విద్యుత్ బకాయిలు ఆమె చెల్లించి విద్యుత్ కనెక్షన్ ఇప్పించారు. అలాగే నాకు వితంతు పెన్షన్ వచ్చేలా చేశారు.

విద్యార్జనకు సెల్‌ఫోన్ అందించారు ..




నా పేరు చంద్రిక, మాది నంబాకం దళితవాడ. నేను నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీజెడ్‌సీ చదువుతున్నాను. నాకు సెల్‌ఫోన్ అవసరం. అయితే పేదరికం కారణంగా నా తల్లిదండ్రులు కొనివ్వలేకపోయారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆర్‌కే రోజా మా గడప వద్దకు వచ్చిన సమయంలో నా పరిస్థితి మంత్రికి వివరించాను. కళాశాల నుంచి మెసేజ్‌లు, ఇంటర్నల్ ఎగ్జామ్స్ మెటీరియల్స్ వాట్సాప్ గ్రూప్‌లో పంపుతారని వాటిని మిస్ అవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాను. వెంటనే ఆమె నాకు మొబైల్ ఫోన్ అందించారు. మంత్రి రోజమ్మ చేసిన సాయం నా జీవితాంతం గుర్తుంటుంది.

నడవలేని నాకు ట్రైసైకిల్ అందించారు..



నా పేరు శివలింగం, మాది మున్సిపల్ పరిధిలోని కేవీపీఆర్ పేట, షుగర్ వ్యాధి కారణంగా నా రెండు కాళ్లు తొలగించారు. దీంతో ఇంటి నుంచి బయటకు రావాలన్నా కుదరదు. అలా వచ్చినా దేక్కుంటూ రావలసిందే. మా ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించే సమయంలో అలా దేక్కుంటూ వచ్చి మంత్రిని కలిశాను. నాకు మూడు చక్రాల సైకిల్ అందించాలని కోరాను. అందరు నాయకుల్లా వీధిలో వచ్చినపుడు చూస్తారు.. వెళతారు అనుకున్నాను. అయితే ఆమె అలా కాదు. నాకు మూడుచక్రాల సైకిల్ అందించారు. నేడు స్వేచ్ఛగా బయట తిరుగుతున్నాను. మంత్రి చేసిన సాయం మరువలేనిది.

మంత్రి రోజా మేలు మరువలేను..



నా పేరు ఆనందయ్య, మాది అయనంబాకం దళితవాడ గ్రామం. రోడ్డు ప్రమాదంలో నా కాలుపోయింది. ఆ ప్రమాదానికి సంబంధించి కేసు కూడా ఇంకా జరుగుతోంది. కాలుపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డాను. మరోవైపు పేదరికం నన్ను చాలా కుంగదీసింది. ఈ తరుణంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మా ఇంటి దగ్గరకు మంత్రి ఆర్‌కే రోజా వచ్చారు. నా కష్టాలు ఆమెకు విన్నవించుకున్నా. అర్థం చేసుకున్న ఆమె వెంటనే నాకు మూడు చక్రాల సైకిల్ ఇప్పించారు. ఆమె చేసిన మేలు ఎన్నటికీ మరువను.

శక్తి స్వరూపిణీ... ముక్తి ప్రదాయణి






నగరి: ఆదిపరాశక్తిగా ఓరుగుంటాలమ్మ, పుత్తూరు: దుర్గాదేవి అలంకరణలో ఆరేటమ్మ, కార్వేటినగరం: వైష్ణవీదేవిగా శ్రీబంగారమ్మ, పాలసముద్రంలో..

నగరి/పుత్తూరు రూరల్/నింద్ర: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని దేవీ ఆలయాల్లో అమ్మవార్లకు వివిధ అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తి స్వరూపిణి... ముక్తి ప్రదాయణి అంటూ భక్తులు ప్రణమిల్లారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు ఆయా ఆలయాలకు పోటెత్తారు. గ్రామదేవత ఓరుగుంటాలమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆదిపరాశక్తి అలంకరణ చేపట్టారు. పట్టణ పరిధిలో కామాక్షి సమేత కరకంలేశ్వర ఆలయంలోని దుర్గాదేవికి, కామాక్షిదేవికి అర్చకులు దుర్గాప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించి వైష్ణవీదేవి అలంకరణ చేశారు. బుగ్గఅగ్రహారం కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలోని అన్నపూర్ణాదేవి సన్నిధిలో అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి చంద్రగంట అలంకరణ చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని సత్రం దక్షిణ వీధిలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి అన్నపూర్ణ అలంకరణ చేయగా మూలవర్లకు పత్తి అలంకరణ చేశారు. ఓంశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్తంకండ్రిగ కరుమారియమ్మ ఆలయంలో అమ్మవారికి బ్రహ్మచారిణి అలంకరణ చేపట్టారు. పుత్తూరు పట్టణంలోని ఆరేటమ్మ, ద్రౌపదమ్మ, కామాక్షమ్మ, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లోని అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి, భక్తులు దర్శనభాగ్యం కల్పించారు. వడమాలపేటలోని కన్యకా పరమేశ్వరిదేవి అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నింద్ర మండలంలోని కేఆర్‌పాళెం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు చేపట్టారు.


వెదురుకుప్పంలో..


నింద్రలో..

జీడీనెల్లూరు నియోజకవర్గంలో..

కార్వేటినగరం/వెదురుకుప్పం/గంగాధర నెల్లూరు/పాలసముద్రం : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీబంగారమ్మ వైష్ణవీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులు అమ్మవారికి సమర్పించిన పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలత్తూరు గ్రామ సమీపంలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి అమ్మవార్లను సరస్వతిదేవి అలంకరణ, చెవుటి గంగమ్మతల్లిని అర్ధనారీశ్వరుడు అలంకరణ, పడవేటమ్మను గాయత్రిదేవిగా అలంకరించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ పూర్ణ చంద్రా రెడ్డి


సమావేశంలో పాల్గొన్న నాయకులు, గృహ సారధులు,సచివాలయ కన్వీనర్లు

గంగాధర నెల్లూరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించుకుందామని ఆ పార్టీ మండల కన్వీనర్ పూర్ణ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అల్లియల్లమ్మ ఆలయ సమీపంలో ఉన్న మండపంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రజలంతా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. అనంతరం పలు ప్రమాదాల్లో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ద్వారా అందిన ఆర్థిక సాయం రూ.27 లక్షలకు సంబంధించిన చెక్కులను నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డికి, డిప్యూటీ సీఎం నారాయణస్వామికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, ఎంపీపీ హరిబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకట రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, నాయకులు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, నేతలు పాల్గొన్నారు.

నవరత్నాల రూపశిల్పి సీఎం జగన్


సంక్షేమ పథకాలను వివరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

- ప్రతి గడపకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చాం
- ఈ సంక్షేమం కొనసాగాలంటే మరోమారు జగనన్నను సీఎంను చేసుకుందాం
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి


ఈసీజీ పరికరాన్ని అందిస్తున్న దాత రామచంద్రన్

శ్రీరంగరాజపురం: నవరత్నాల రూపశిల్పి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందించిన ఘనత ఆయనదే అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి సచివాలయ పరిధిలో ఉన్న 49 కొత్తపల్లిమిట్ట, కొత్తపల్లి, బీసీ కాలనీ, బోడిదేవరపల్లి, 48 బసివిరెడ్డిపల్లి, కొటార్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి పాల్గొన్నారు. వీరికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటివరకు దాదాపు 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఆయనదేనన్నారు. పేదల ప్రగతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా లేనిపోని ఆరోపణలు చేస్తూ జగన్ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గ్రామాల్లోని సచివాలయాల ద్వారా ప్రజలు ప్రతి సమస్య పరిష్కారం అవుతుండడంతో గ్రామస్తులు సంతోషంగా ఉన్నారన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? లేదా, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గం నేటితో గడపగడప కార్యక్రమం పూర్తి అయిందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా కలుసుకుని వారి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎంను చేయాలని ప్రజలను కోరారు.

వినతులు.. పరిష్కారాలు..

అనంతరం కొత్తపల్లి గ్రామంలో మురుగునీటి కాలువ ఏర్పాటు చేయాలని, దళితవాడలో సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు డిప్యూటీ సీఎం నారాయణస్వామిని కోరారు. స్పందించిన ఆయన వెంటనే అందుకు సంబంధించిన నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రామచంద్రన్ స్థానిక ప్రాథమిక వైద్యశాలకు ఉచితంగా ఈసీజీ పరికరాన్ని డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డికి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ డిల్లయ్య, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుజాత, డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, మండల కన్వీనర్ మణి, మాజీ సర్పంచ్ విజయాబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఏసయ్య, బూత్ కన్వీనర్ కోటిరెడ్డిబాబు, తహసీల్దార్ బెన్నురాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, విద్యుత్‌శాఖ డీఈ చిన్నరెడ్డప్పరెడ్డి, ఏడీ నాగరాజు, మండలస్థాయి అధికారులు, నాయకులు జనార్ధన్, గోవిందరెడ్డి, సుధ, పవన్, సాంబ, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న కృపాలక్ష్మి

కార్వేటినగరం: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థతో పాటు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పార్టీకి పట్టుకొమ్మలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హిందూ–ముస్లిం కల్యాణ మండపంలో ఎంపీపీ లత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపులో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి మరోసారి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. అనంతరం ఎంపీపీ లత మాట్లాడుతూ సీఎం జగనన్న నెరవేర్చిన 99 శాతం హామీలను ప్రజలకు వివరించాలన్నారు. జీడీనెల్లూరు నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందంటే సీఎం జగనన్న చొరవతో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామితోనే సాధ్యమైందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పురంధర్, శేషాద్రి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యం





జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ హరి, సురక్ష శిబిరానికి తరలివచ్చిన మహిళలు, వృద్ధులు, వడమాలపేట: మాట్లాడుతున్న సచివాలయ కన్వీనర్ సురేష్‌రాజు

- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన

పుత్తూరు రూరల్: ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎ.హరి తెలిపారు. మంగళవారం స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరేటమ్మ కాలనీ, ఆర్టీసీ కాలనీ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని చెప్పారు. శిబిరంలో డాక్టర్లు రోగులకు వైద్య సేవలందించి, వృద్ధులకు కళ్లద్దాలు, హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వడమాలపేటలో..

పత్తిపుత్తూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సచివాలయ కన్వీనర్ సురేష్‌రాజు ప్రారంభించారు. శిబిరంలో రోగులకు వైద్య సేవలందించి కళ్లద్దాలు, హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భానుమూర్తి, మండల పార్టీ కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుధీర్‌రెడ్డి, సర్పంచ్ తులసి, నాయకులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: ప్రజారోగ్యానికే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మయ్యపల్లె గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్ చొక్కా గోవిందయ్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బట్టే సుబ్రమణ్యం మాట్లాడుతూ శిబిరం ద్వారా 724 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 130 మందికి కంటి రోగులను పరీక్షించి వారికి కళ్లద్దాలు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పురుషోత్తం, ఎంపీటీసీ భాస్కర్, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: ప్రజల ఆయుష్షును పెంచడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎంపీపీ లత అన్నారు. మంగళవారం కేఎంపురం ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్‌లు సరళ, శీలారాణి, ఎంపీటీసీ విమల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. శిబిరంలో 362 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, వెంకటేష్, విజయులురెడ్డి, ఆనంద్, విజయకుమార్, ఎంపీడీఓ మోహన్‌మురళి, డీటీ లక్ష్మీపతి పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలోని పాచిగుంట గ్రామంలో సర్పంచ్ విజయమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎంపీపీ అనిత రెడ్డి ప్రారంభించారు. వైద్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





వెదురుకుప్పం: బొమ్మయ్యపల్లెలో కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు, అధికారులు, ఆయుష్మాన్ భవన్ కార్డులను అందిస్తున్న ఎంపీపీ లత, గంగాధరనెల్లూరులో..